


'ముద్దు తియ్యగా వుంటుందనుకున్నాను. ఇంత వేడిగా వుందేమిటి?" సమీర్ మధుమిత పెదవులను ముద్దాడుతూ అడిగాడు.

అతని పెదవుల నుంచి తన పెదాలను విదిలించుకుంది మధుమిత. చేతిగోళ్ళు అతని వీపులో గుచ్చుతూ చెప్పింది- "మామూలుగా అయితే తియ్యగానే వుండేది. నువ్వూ, నీ చేతివేళ్ళు వూరుకుంటే కదా! తియ్యటి ముద్దుని కాస్తా వేడెక్కించేశావు" అంది.

"థాంక్స్ ఫర్ యువర్ కాంప్లిమెంట్!" చేతిని ఆమె నడుము మీదకి పోనిచ్చాడు సమీర్.

చక్కిలిగింతలు పెట్టినట్టయింది మధుమితకి. "ఏయ్- వదులు, వదులు!" అని అతని కౌగిలి నుంచి విడిపించుకునే ప్రయత్నం చేయసాగింది.

ఆమె ఆ ప్రయత్నం చేస్తున్నకొద్దీ

కుంది.

సమీర్ వెళ్ళి, ఓ కుర్చీలో కూర్చున్నాడు. ఈ రస భంగానికి అతనికి చెడ్డ చిరాకేసింది.

మధుమిత వెళ్ళి, తలుపు తెరిచింది. ఎదురుగా కేబుల్ టీవీ కుర్రాడు-

"మేడమ్! ఈ నెల డబ్బులు..." జేబులో నుంచి బిల్ బుక్ తీస్తూ అన్నాడా కుర్రాడు.

క్షణం క్షణం

# నగరంలో నడిరాత్రి

-విపంచి

ఆమె మెత్తటి వళ్ళు, తమ కట్టుకున్న మృదువైన చీరలోనుంచి సమీర్ని స్పృశించసాగింది.

ఆ స్పర్శ హాయిగా, వెచ్చగా వుంది. హఠాత్తుగా మధుమితని దగ్గరకు లాక్కుని, ఆమె మెడ వంపుని చుంబించాడు సమీర్.

మధుమితలో ప్రణయ పారవశ్యం కట్టలు తెంచుకుంది.

ఓ మన్నటి మృదుత్వపు స్పర్శ మలయ మారుతంలా తాకింది.

చుంబన రాగం ఆరోహణ-అవరోహణ స్వరాల్లో విహరించసాగింది.

సరిగ్గా అదే సమయానికి తలుపు చప్పుడయ్యింది.

మధుమిత చటుక్కున సమీర్ కౌగిలి నుంచి బయటపడింది. చీర సర్దు

"పొద్దున తొమ్మిది గంటలకో, రాత్రి ఏడుగంటలకో వచ్చేవాడివి కదా! ఈ వేళలో వచ్చావేమిటి?" కాస్త చిరాగ్గా, రిస్ట్ వాచికేసి చూసుకుంటూ అడిగింది మధుమిత.

అప్పుడే టైము పావుతక్కువ పదకొండే అవుతుంది.

"మీకు సెలవు కదా మేడమ్! ఎలాగూ ఇంట్లోనే వుంటారు కదా అని..." నసిగాడతను.

మధుమితకి చిరాకు ఇంకా తగ్గలేదు. "సెలవయితే...? మాకు వేరే పనులేవీ వుండవా?"

ఆ కుర్రాడు అప్రయత్నంగా లోపలికి తొంగి చూడబోయాడు. మదుమితకి అప్పుడుగాని తన మాటల్లో పొరపాటు తెలియలేదు.

వెంటనే అల్మారాలో వున్న తన హేండ్ బ్యాగ్‌లోని డబ్బులు తీసి, అతనికిచ్చింది.

"ఇక్కడుంటే ఇంతే! పైగా చుట్టు పక్కల వాళ్ళు కూడా ఏమయినా అనుకుంటారేమో?" సమీర్‌కి ఎదురుగా వున్న కుర్చీలో కూలబడుతూ అంది మధుమిత.

ఆమె కూర్చోవడం పరీక్షగా గమనించిన సమీర్ అన్నాడు- "ఆడవాళ్ళు నిలబడ్డదానికి, కూర్చున్నదానికి ఎంత అందమైన తేడాలో?"

మధుమిత బుగ్గల్లో సిగ్గు మెరిసింది. ఆమెకి శృంగారం కొత్త కాదు. కాని ఏనాడు ఆమె భర్త మాధవ్ ఆమెకి శృంగారం పట్ల అందమైన భావన కలిగించలేదు. కేవలం రాత్రివేళల్లో తన కోరిక తీర్చుకోవడానికే తప్ప- తనతో సమానంగా భార్య కూడా ఆనందాన్ని పంచుకోవాలనే ఆలోచన ఎప్పుడూ చేయలేదు.

పైగా మాధవ్‌కి జీవితమంటే జూదం! రోజుల తరబడి పేకాటలో కూర్చుని ఇంటికొచ్చేవాడు కాదు. ఆదివారాలయితే రేస్ కోర్స్‌లోనే మకాం- సంపాదన అంతా ఖర్చుపెట్టడమే కాదు, వూరినిండా అప్పులు చేశాడు.


అప్పుల వాళ్ళ వత్తిడి పెరిగేసరికి, ఒకానొకరోజు మధుమితని అర్థంతరంగా వదిలేసి, పారిపోయాడు. ఎక్కడికెళ్ళిపోయాడో ఎవరికీ తెలియదు. తెలుసుకునే ప్రయత్నం కూడా చేయలేదు మధుమిత.

ఆమెకెంతో రిలీఫ్‌గా అనిపించింది. ఓ ఫైవ్‌స్టార్ హాస్పిటల్‌లో రిసెప్షనిస్ట్‌గా చేరింది.

వుట్టింటికి వెళ్ళడానికి కూడా ఇష్టపడక, ఒంటరిగా, హాయిగా జీవించసాగింది.

ఆమె ఒంటరితనాన్ని ఆసరా చేసుకుని, చాలా దగ్గరకు రావాలని కొంత మంది ప్రయత్నించారు.

అయితే మధుమిత వారందరినీ హద్దుదాటనివ్వలేదు. సమీర్‌ని మాత్రం హద్దుల్లో వుంచలేకపోయింది. అందుకు కారణం- అతని చిలిపితనం...




* * *

సమీర్‌ది కర్నూలు. వాళ్ళ నాన్నకి కిడ్నీ ట్రబుల్ కారణంగా హైదరాబాద్‌లోని ఆ స్టార్ హాస్పిటల్‌కి తీసుకొచ్చాడు సమీర్.

అప్పుడు పరిచయమైంది మధుమిత. సరదాగా నవ్వించాడు, కవ్వించాడు. మధుమిత కూడా తనకి తెలియకుండానే అతని చిలిపితనానికి లొంగిపోయింది.

ఆర్నెల్ల పరిచయం తర్వాత... అంతకుముందు రోజే అడిగాడు సమీర్- "రేపు మీకు వీక్లీ ఆఫ్ అన్నారుగా, మీ ఇంటికి తీసుకెళ్ళరూ?"

సమీర్ కోరిక కాదనలేకపోయింది మధుమిత. అతడ్ని ఇంటికి రానిస్తే, ఏమవుతుందో ఊహించింది. అయినా అడ్డు చెప్పలేదు. ఒకోసారి కొన్ని భయాలు నిజం చేసుకోవడంలో ఎంతో థ్రిల్ వుంటుంది.

ఇంట్లోకి రాగానే తలుపు లేసేశాడు సమీర్. "నలుగురు చూస్తే బాగుండదు" అంటూ.

ఆరోజు అతను వస్తాడనే ప్రత్యేకంగా అలంకరించుకుంది మధుమిత. చామనచాయలో వున్న మధుమిత రూపురేఖల్లో ఎంతో కళ వుంది. చీరకట్టులో కూడా తన సొగసులు కవ్వించేలా చీర కట్టింది మధుమిత.

కాఫీ కలపడానికి వంటగదిలోకి వెళ్ళబోయిన మధుమితని చేయి పట్టుకుని ఆపేశాడు సమీర్. వెనకనుంచి హత్తుకున్నాడు. ముద్దుల వర్షం కురిపించాడు.

తీరా కథ రసకందాయంలోకి వచ్చేసరికి, పానకంలో పుడకలా కేబుల్ టీవీ కుర్రాడు అడ్డొచ్చాడు.

"ఎన్నో రోజుల తర్వాత... సిగ్గునడేలా చేస్తున్నారు" అంది మధుమిత సమీర్‌కేసి ఓరచూపులు చూస్తూ.

"అఫ్‌కోర్స్, సిగ్గు పూర్తిగా పోగొడదామంటే ఇక్కడ వీలయ్యేలా లేదు. ఓ పని చేద్దాం- మా హోటల్ రూమ్‌కి వెళ్ళిపోదాం" అని లేచాడు సమీర్.

మరో పావుగంటలో సమీర్ మారుతీ వేన్‌లో అతను బస చేసిన హోటల్‌కి చేరుకున్నాడు.

మధుమిత రూమ్‌లోకి వెళ్ళగానే మంచంమీద వాలింది. కావాలనే తప్పించిందో, కాకతాళీయమో తెలియదు కానీ ఆమె పైట పక్కకి తొలగింది.

చిన్నగా నవ్వుకున్నాడు సమీర్. "సహకారం వుంటేనే సరసం పండుతుంది" అన్నాడు.

మధుమిత ఏమీ మాట్లాడలేదు. ఆమె కళ్ళు మత్తుతో అరమోడ్పులయ్యాయి.

సరిగ్గా, సమీర్ ఆమె దగ్గరకి వెళ్ళేలోగా ఫోన్ మోగింది. రిసీవర్ తీసి మాట్లాడిన వెంటనే సమీర్ ముఖకవళికలు మారాయి.

"రెలెటివ్స్- ఇక్కడికొస్తానని ఫోన్ చేశారు. బయటకు అర్జెంట్ పని మీద వెళ్తున్నానని అబద్ధమాడాను. ఇది రైట్ ప్లేస్ కాదు! సడన్‌గా హోటల్ మీద రెయిడింగ్ జరిగినా, మువ్వా-నేమా ఇబ్బందుల పాలవుతాం. లేదా స్నేహితులు బంధువులు వచ్చినా, ఓహ్ గాడ్, నా పరిస్థితి టెర్రిబుల్! నవ్వుల పాలయిపోతాను" అన్నాడు సమీర్.

మధుమిత ముఖంలో నిరాశానీచిక కదలాడింది. పైట సర్దుకుంది.

సమీర్ ముఖంనేపయినా చూడకుండా, "సరే, నన్ను మా ఇంటిదగ్గర డ్రాప్ చేయండి!" అంది.

ఇద్దరూ మళ్ళీ మారుతీవేన్‌లో బయల్దేరారు.

మధుమిత ఏమీ మాట్లాడకుండా, ముభావంగా కూర్చుంది.

కుడిచేతితో డ్రైవ్ చేస్తూ, ఎడమ చేతితో మధుమిత చీరమీద సున్నాలు చుట్టాడు సమీర్- "కోపమా...?"

"నాకెందుకు కోపం?"

"తాపం తీరకపోతే, కలిగేది కోపమేగా?"

ఒక్క క్షణమాగి, తనే చెప్పాడు సమీర్- "ఈరోజు ఎట్టి పరిస్థితుల్లోనూ మనం ఎంజాయ్ చేసి తీరాలి!" దృఢంగా చెప్పాడు.

మధుమితకి ఎంతో అసంతృప్తిగా వుంది. ఎంతో కాలం తర్వాత తనకి నచ్చిన వ్యక్తితో రొమాన్స్ సాగించే

అవకాశం దొరికినట్టే దొరికి పోగొట్టుకోవడం?

ఆమె మనసులో ఆ అనుభవం పోగొట్టుకోవాలనిపించడం లేదు.

* * *

ఓ చైనీస్ రెస్టారెంట్‌లో భోజనం చేసి, మ్యాట్నీ సినిమాకి వెళ్ళారు. అయితే ఇంటర్వెల్‌లోనే బయటకు వచ్చేశారు– వాంఛల వేడి కాల్చేస్తుండడంతో.

టాంక్‌బండ్ పక్కనే వున్న బుద్ధ పూర్ణిమ ప్రాజెక్ట్ రోడ్‌లోకి పోనిచ్చాడు సమీర్ మారుతీ వేన్‌ని.

సిమెంట్ బెంచీల్లో రకరకాల జంటలు– ఆ దారిన పూలు, కూల్ డ్రింక్స్, పల్లీలు అమ్మేవాళ్ళు అక్కడక్కడా కనబడుతున్నారు.

"మనమూ ఏదో బెంచీలో సెటిల వుదాం!" అన్నాడు సమీర్ వేన్ దిగకుండానే.

"ఛీ..ఛీ! నాకిష్టం లేదు, రొమాన్స్ అనేది ఇద్దరు వ్యక్తుల మధ్య మాత్రమే వుండాల్సిన అందమైన ఆనందపు రహస్యం! రోడ్లమీద పడడం నాకిష్టం లేదు. ప్లీజ్ నన్ను ఇంటిదగ్గర దించెయ్యండి" అంది మధుమిత.

ఒక్క క్షణం ఏమీ మాట్లాడలేదు సమీర్. ఆలోచిస్తుండిపోయాడు.

"అబ్బా– ఆలోచనలు తర్వాత! ముందు వేన్ స్టార్ట్ చేయండి– లేదా గ్లాసులు పూర్తిగా వేసేయండి. నలుగురూ మనకేసే చూస్తున్నారు" అంది మధుమిత.

ఆలోచన తళుక్కుమని మెరిసింది సమీర్ మదిలో. "ఐయ్ గాటిట్!" అన్నాడు ఆనందంతో.

మరో అరగంట తర్వాత వారి వేన్ నగర శివార్లవైపు ప్రయాణించసాగింది. నిర్మానుష్యంగా వున్న కాలనీలోకి పోనిచ్చాడు వేన్‌ని.

కాసేపు ఆ కాలనీ అంతా చక్కర్లు కొట్టారు.

మధుమితకి అర్థం కాలేదు. "ఏమిటిదంతా?" అంది.

"వెయిట్ అండ్ సీ!"

ఆ కాలనీలో రోడ్‌కి చివరలో ఓ పెద్ద ఇల్లు కనబడింది. ఇంటికి తాళం వేసివుంది కాని, మెయిన్ గేట్ మాత్రం తెరిచే వుంది.

వేన్‌ని ఆ గేటులోపలికి పోనిచ్చాడు సమీర్. "ఇంట్లో వాళ్ళు వూరెళ్ళి వుంటారు" అని వేన్ తలుపులన్నీ వేసేశాడు.

ఏం జరగబోతుందో మధుమితకి అర్థమైంది– ఆమె వంట్లో రక్తం వేగంగా ఉరకలేసింది మనసులో కోరికలాగా.

* * *

రఘునాథరావుకి తమ ఇంటిముందున్న మారుతీవేన్‌ని చూడగానే ఎవరొచ్చారో అర్థం కాలేదు.

కారు ఆపి, భార్యని లోపలికి వెళ్ళమని చెప్పి, వేన్ దగ్గరకు వెళ్ళాడు రఘునాథరావు.

తనకి తెలిసిన నెంబరేదీ కాదా వేన్‌ది.

ఎవరయినా లోపల వున్నారో లేదో కూడా తెలియడం లేదు.

ఒక్క క్షణం చెవులు రిక్కించాడు.

వేడి వేడి నిట్టూర్పులు, గుసగుసలు, మూలుగులు వినబడ్డాయి రఘునాథరావు పాము చెవులకు–

ఆయనకి లీలగా అనుమానం కలిగింది "ఎవరు లోపల? బయటకు రండి!" అని వేన్ డోర్ దబదబా బాదాడు రఘునాథరావు.

కొద్దిసేపటి తర్వాత ఫ్రంట్ డోర్ అద్దం తెరచుకుంది. లీలగా మధుమిత– సమీర్ కనబడ్డారు రఘునాథరావుకి.

ఆ వెంటనే వేన్ స్టార్టయ్యింది– రఘునాథరావు తిట్లు, చివాట్లు లెక్క చేయకుండా వెళ్ళిపోయింది.

విషయమంతా విని, రఘునాథరావు భార్య ఉష ఆశ్చర్యపోయింది– "రోజులు మరీ దారుణంగా అయ్యాయి. సరసాలకు వేళా పాళా, చోటు మాటు ఏమీ లేకుండా పోయింది. రామరామ!" అని బుగ్గలు నొక్కుకుంది.


రాత్రి పదకొండు దాటుతుంటే, రఘునాథరావు మంచి నిద్రలో వున్న ఉషని లేపి, బయటకు తీసుకొచ్చాడు. మారుతీకారు డోర్ తెరచి, భార్యని లోపల కూర్చోమన్నాడు రఘునాథరావు.


"ఇంత రాత్రివేళ ఎక్కడికి?" అంది నిద్రమత్తు నరిగ్గా వదలని ఉష.

"ఈ మహానగరంలో నడిరాత్రిలో రసలోకంలోకి" అని కారు అద్దాలన్నీ మూసే ప్రయత్నంలో పడ్డాడు రఘునాథరావు.

## కార్టూనిస్టులూ అటెన్షన్ ప్లీజ్

కాలం చెల్లిన గయ్యాళి భార్యలు, అప్పడాల కర్రల వైపు కార్టూన్లు పరిశీలనార్థం కావు. మీ సృజన మేళవించి మంచి క్యాప్షన్లతో హాస్యం చిలికించాలి. గీతతోనే సెటైర్ పండించాలి. సీజనల్ గా, సామాజిక సమస్యలు, నిత్యజీవితంలోంచి రాలి పడే చెణుకులను ఇతివృత్తంగా తీసుకోండి. సమకాలీన రాజకీయాలపై చురకత్తుల్లాంటి కార్టూన్లను సంధించండి. కాని ఏ వర్గాన్ని కాని, ఏ ఒక్కరిని కాని గాయపరిచేవిగా వుండకూడదు. నెరసి సునిశిత హాస్యమే మీ కార్టూన్ల పరమావధిగా వుండాలి. మీ కార్టూన్లను పోస్టుకార్డు సైజులో గీసి పంపాలి. మీ కార్టూన్లతో పాటు మీ చిరునామాతో వున్న రిటర్న్ కవరు కూడా జత చేయాలి. లేని పక్షంలో ప్రచురణకు అర్హం కాని కార్టూన్లను తిప్పిపంపడం జరగదు. కార్టూన్ల పరిశీలనలో తగిన సమయం తీసుకుంటాం కాబట్టి ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలకు అవకాశం లేదు.





మీ కార్టూన్లు చేరవలసిన చిరునామా
కార్టూన్ విభాగం
ఎడిటర్ ఆంధ్రజ్యోతి వీక్లీ
రోడ్ నెంబర్. 8, బంజారా హిల్స్
హైదరాబాద్. 34